# ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు అభినందన

**చేబ్రోలు :** తమ విద్యార్థులు ఒకే కంపెనీకి 30 మంది ఉద్యోగాలకు ఎంపికై రికార్డు సృష్టించారని విజ్ఞాన్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ పి.శ్రీనివాసబాబు తెలిపారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్ ఫార్మసీ కళాశాలలో శనివారం క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులతో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ పి.శ్రీనివాసబాబు మాట్లాడుతూ వీఈఈ టెక్నాలజీస్‌కు ఒకేసారి తమ కళాశాలకు చెందిన 30 మంది ఫార్మసీ విద్యార్థులు ఎంపికై రికార్డు సృష్టించారన్నారు. తమ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ ఇంటర్వ్యూలకు రాష్ట్రవ్యాప్తంగా 50కు పైగా కళాశాలల నుంచి 250 మంది విద్యార్థులు హాజరయ్యారని, వారిలో 109 మంది కొలువులు సాధించారని పేర్కొన్నారు. ఇప్పటివరకు తమ విద్యార్థులు 85 శాతం మంది ఉద్యోగాలు సాధించారని తెలిపారు. 100 శాతం మందికి ఉద్యోగాలు ఇప్పించడం లక్ష్యంగా



**ప్రతిభ కనబరిచిన విద్యార్థులతో ప్రిన్సిపాల్ శ్రీనివాసబాబు తదితరులు**

పెట్టుకున్నామని, అందుకు తగినట్లుగా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తున్నామని చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు చైర్మన్ లావు రత్తయ్య, వైస్‌చైర్మన్ శ్రీకృష్ణదేవరాయలు అభినందనలు తెలిపారు.

SAKSHI - 28-02-2016

## విజ్ఞాన్ ఫార్మశీ విద్యార్థుల ప్రతిభ



**గుంటూరు(విద్య):** ప్రముఖ బహుళజాతి సంస్థ వీఈఈ టెక్నాలజీస్ శనివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో తమ విద్యార్థులు 30మంది ఉద్యోగాలు సాధించారని వడ్లమూడిలోని విజ్ఞాన్ ఫార్మశీ ప్రిన్సిపాల్ డాక్టర్ పీ.శ్రీనివాసబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లావు రత్తయ్య తదితరులు అభినందించినట్లు పేర్కొన్నారు.

ANDHRA Jyothi - 28-2-2016